క్లుప్తంగా

డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచితశిక్షణ

మదనపల్లె : ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్‌యోజన పథకం ద్వారా మదనపల్లె జీఎంఆర్ పాలిటెక్నిక్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓబులేసు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. శిక్షణా తరగతులు డిసెంబర్ 27 నుంచి ప్రారంభమవుతాయన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9553202509 నంబరులో సంప్రదించాలని సూచించారు.

కౌశల్ విజేత గురుచరణ్

బి.కొత్తకోట : జిల్లా స్థాయి కౌశల్ పోటీల్లో బి.కొత్తకోట మండలం గట్టు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి గురుచరణ్ మొదటిస్థానంలో నిలిచాడు. బుధవారం రాయచోటి డైట్ కళాశాలలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సాధించిన విజయాలు అన్న అంశంపై పోస్టర్ ప్రజెంటేషన్ ఇచ్చాడు. దీనిపై మొదటిస్థానంలో నిలవగా, డిసెంబర్ 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు భాస్కర్ ఆధ్వర్యంలో గురుచరణ్ ఈ పోటీల్లో వరుసగా రెండోసారి మొదటి స్థానంలో నిలిచాడు. ఎంఈఓలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి, హెచ్ఎం, ఉపాధ్యాయులు గురుచరణ్‌ను అభినందించారు.

అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు విష్ణుప్రియ ఎంపిక

మదనపల్లె సిటీ : అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థిని విష్ణుప్రియ ఎంపికైంది. ఈనెల 6,7 తేదీల్లో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో విష్ణుప్రియ ఖోఖో విభాగంలో ప్రతిభ కనబరిచింది. ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిష్ణవేణి, పీడీ శ్రీనివాసులు, అధ్యాపకులు అభినందించారు.

వస్తువులు కొంటే బిల్లు తప్పకుండా తీసుకోవాలి

మదనపల్లె సిటీ: వస్తువులు కొంటే బిల్లు తప్పకుండా తీసుకోవాలని మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. గురువారం మహిళా డిగ్రీ కాలేజీలో వినియోగదారుల రక్షణపై అవగాహన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ వస్తువులు కొన్నప్పుడు మోసపోతే వినియోగదారుల ఫోరానికి వెళ్లి న్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఫేస్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ ఉత్తమేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు విష్ణుప్రియ, ఖాజావలీ, మోహన్‌బాబు, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందజేత

బి.కొత్తకోట : మండలంలోని 70 ప్రభుత్వ పాఠశాలలకు గురువారం ఎంఈఓలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారీలు క్రీడా పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ

వాల్మీకిపురం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై శుక్రవారం ఉదయం 10గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బహిరంగ సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది హాజరుకావాలన్నారు.

కార్మికులకు ఉచిత బీమా

కలికిరి : కలికిరిలోని హెచ్ఎస్ఎం సేవా సంస్థ ఆధ్వర్యంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భవన నిర్మాణ, ఎలక్ట్రీషియన్, ప్లంబర్ తదితర వర్గాల కార్మికులకు హెల్త్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ఉచితంగా నమోదు చేశారు. సంస్థ నిర్వాహకుడు, ఎంపీటీసీ సభ్యుడు భోగేష్ ఉచితంగా పాలసీ నమోదు చేయించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరులో జీసస్ ఇన్ లైఫ్ మినిస్ట్రీ మందిరంలో ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ బీఆర్ జైదీప్ రాజ్ క్రీస్తు పుట్టుక విశిష్టత తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డుల ద్వారా ఆప్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీల మానవహారం

బి.కొత్తకోట : తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.

ట్రాక్‌మెన్ నుంచి ఎస్ఐగా..


జి.శ్రీకాంత్

ములకలచెరువు : మండలంలోని సోంపల్లె పంచాయతీ బోరెడ్డిగారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన జి.శ్రీకాంత్ సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా ఎంపికయ్యాడు. పోలీస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో 221 మార్కులు సాధించాడు. తమ కుమారుడు ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడంతో గురువారం తల్లిదండ్రులు జి.ఉత్తమ్మ, జి.శ్రీనివాసులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రైల్వేశాఖలో ట్రాక్‌మెన్‌గా ఉద్యోగం నిర్వహిస్తూనే ఎస్ఐ ఉద్యోగం సాధించడం విశేషం.

అట్టహాసంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు


అంగళ్లు కూడలిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాళ్లు, నాయకులు


మదనపల్లెలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్‌ఆజం తదితరులు

కురబలకోట : సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోలాటాలు, డీజేలు, డ్యాన్సులు, అన్నదానం, స్వీట్లు పంపిణీ లాంటి కార్యక్రమాలతో హోరెత్తాయి. ర్యాలీలు జరిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనం మెచ్చేలా జగన్ పాలన ఉందన్నారు. జెడ్పీటీసీ బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, పాల్గొన్నారు.

పెద్దమండ్యం : పెద్దమండ్యం బస్టాండు కూడలిలో కేక్‌ను కట్ చేసి, ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ పీరమ్మ, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి పంచిపెట్టారు.

బి.కొత్తకోట : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత జ్యోతిచౌక్‌లో పార్టీ మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రలతో కేక్‌కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. 215 మంది రక్తదానం చేశారు. మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్, వైస్ ఎంపీపీ ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు. అలానే వైఎస్సార్‌సీపీ నాయకుడు బుద్దల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గట్టులో వేడుకలు ఘనంగా జరిపారు.

తంబళ్లపల్లె : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, ప్రత్యేక ఆహ్వానితులు చిన్నారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. వేలాది మందికి అన్నదానం చేశారు. వైస్ ఎంపీపీ కరీమ్, కో-ఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు సీఎం జగన్

పీలేరు : విశ్వసనీయతకు మారుపేరు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు, క్రాస్ రోడ్డు వద్ద భారీ కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలికిరిలో ఘనంగాజగన్ జన్మదిన వేడుకలు

కలికిరి:స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, గుట్టపాళెం సర్పంచ్ వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కేవీపల్లె : వైఎస్ జగన్ జన్మదిన వేడుకలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, పాత్తపు సతీష్‌రెడ్డి, యర్రమరెడ్డి, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగులమ్మ, మాజీ జడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు చింతల ఆనంద రెడ్డి, అబ్దుల్‌కలీమ్, కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఎన్నోపుట్టినరోజులు జరుపుకోవాలి

గుర్రంకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం గుర్రంకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే 100కిలోల కేక్‌ను జగన్ చిత్రపటం ముందు ఉంచి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అనంతరం వ్యాసరచపోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి చైర్మెన్ రవినాయక్, జెడ్పీటీసీ సమ్రీన్‌ముక్తియార్, మండల ఆర్‌బీకే చైర్మెన్ జయచంద్రారెడ్డి,సింగిల్‌విండో అధ్యక్షులు నక్కాచంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల,ఎల్వీరమణ, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలకడ : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కలకడ. రాతిగుంటపల్లె, వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గు కలకడలో అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్‌కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, ఎంపీటీసీసభ్యులు ముభారక్, మైనార్టీకన్వీనర్ షావత్ అల్లీఖాన్,మండల ఆర్‌బికె చెర్మెన్ హరినాథరెడ్డి, టౌన్ కన్వీనర్ కరీముల్లా, సింగల్విండో డైరెక్టర్ సుల్తానీ బాష, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ములకలచెరువు : స్థానిక రైల్వేగేటు నుంచి బస్టాండు సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. 25 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ములకలచెరువులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, సర్పంచు రహమత్‌బీ కేక్ కట్ చేశారు. జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచులు విష్ణు, జయచంద్ర, రాంబాబు, తదితరులు ఉన్నారు.

ప్రజలందరికీ పర్వదినం

మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ పండుగ దినమని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్‌చైర్మన్ జింకా చలపతి, మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.నారదరెడ్డి అన్నారు. గురువారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పండుగ వాతావరణంలో ఘనంగా జరిపారు. అన్నదానం, వస్త్రాల పంపిణీ, కేక్ కటింగ్ తదితర సేవాకార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు జింకాచలపతి, నూర్ ఆజం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులు రెడ్డి తదితరులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఆర్టీసీ-2డిపో ఆవరణలో వైఎస్సార్ నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు వి.నారదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అన్నమయ్య జిల్లా డీటీఓ రాము, డీఎం ఆర్.సీ.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మిషన్ కాంపౌండ్‌లో సుమారు 5,000 మంది ఆటోడ్రైవర్లకు యూనిఫాం, కుటుంబ సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి కార్యాలయంలో దేశాయ్ జయదేవ్‌రెడ్డి, కోళ్లబైలు సర్పంచ్ ఆనంద రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. మేదరసంఘం జిల్లా అధ్యక్షుడు తాలే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మేదరవీధిలో, గాంధీపురంలో కౌన్సిలర్ రేణుక ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

రామసముద్రం : పెద్దకురప్పల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు సర్దార్ బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ నంద పాల్గొన్నారు.

నిమ్మనపల్లె : అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ సదాశివరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లె శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


మున్సిపాలిటీలో కేక్ కట్‌చేస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు


కలకడ: కలకడలో అన్నదానం చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి, తదితరులు


కేవీపల్లె: ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదానం చేస్తున్న నాయకులు


తంబళ్లపల్లె: అన్నదానంలో వైఎస్సార్‌సీపీ నాయకులు


బి.కొత్తకోటలో రక్తదానం చేస్తున్న కార్యకర్తలు


పెద్దతిప్పసముద్రం: కేక్ కట్ చేస్తున్న నాయకులు


పెద్దమండ్యం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు


పీలేరు : సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సైన్స్‌పై ఆసక్తి పెంచేందుకే చెకుముకి పరీక్షలు

నిమ్మనపల్లె : విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంచేందుకే చెకుముకి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జెడ్పీహైస్కూల్ హెచ్ఎం అంజద్‌అలీఖాన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. గురువారం నిమ్మనపల్లె జెడ్పీహైస్కూల్, రెడ్డివారిపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో 8,9,10 తరగతుల విద్యార్థులకు జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో నిమ్మనపల్లె జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ఎస్.శ్రావ్య, ఈ.అనిత, ఎం.కీర్తన ప్రతిభ చూపి మొదటిస్థానంలో నిలువగా, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు హారికారెడ్డి, వికాస్‌రెడ్డి, తోన్షియా రెండోస్థానం సాధించారు. త్వరలో జిల్లాస్థాయి పోటీపరీక్షల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, వెంకటగోపాల్, రాజేంద్రకుమార్, రెడ్డిశేఖర్, రమణప్ప, వసంతలక్ష్మి, మంజుల, లలిత తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి విజేతలు జ్ఞానోదయ, సీటీఎం పాఠశాల విద్యార్థులు

మదనపల్లె సిటీ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీల్లో జ్ఞానోదయ, సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గురువారం స్థానిక విజయభారతి పాఠశాలలో జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, షీల్డ్‌లతో పాటు ప్రశంసాపత్రాలను జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు హరీంద్రనాథ్‌శర్మ అందజేశారు. కార్యక్రమంలో విజయభారతి కరస్పాండెంట్ సేతు, తారకరామనాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వవైభవానికి కృషి


బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సీపీడీసీ సమావేశం

మదనపల్లె : చారిత్రక నేపథ్యం కలిగిన బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కాలేజ్ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కౌన్సిల్(సీపీడీసీ) కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఆనందరెడ్డి అన్నారు. గురువారం కళాశాలలోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో, బీటీ కళాశాల ప్రభుత్వంలో విలీనం అయ్యాక, మొదటి సీపీడీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో నూతన యూజీ, పీజీ కోర్సుల ఏర్పాటు, ఠాగూర్ రూమ్ నవీకరణ, కళాశాల ప్రగతితో ముడిపడిన, విద్యా సంబంధమైన, పరిపాలన, అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి, మార్పూరి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘం నేతల ధర్నా

పీలేరురూరల్ : ప్రతి నెలా ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశం నిర్వహించడం లేదని వివిధ దళిత సంఘాల నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించకపోవడంతో మండలంలో పలు ఎస్సీ, ఎస్టీల సమస్యలు పేరుకుపోతున్నాయని తెలిపారు. ఈ నెల 27న ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ సమావేశం నిర్వహిస్తామని తహశీల్దార్ ధనుంజయలు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

26 నుంచి ఆడుదాం ఆంధ్ర

బి.కొత్తకోట : ఈనెల 26 నుంచి బి.కొత్తకోటలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పీఆర్.మనోహర్ అన్నారు. గురువారం ఆయన అధికారులతో కలిసి స్థానిక బాలుర జెడ్పీ హైస్కూల్ మైదానం, మార్కెట్ యార్డుకు చెందిన మైదానం పరిశీలించారు. క్రీడాకారులకు మైదానంలో సౌకర్యాలు, ఆటలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంఈఓ రెడ్డిశేఖర్, హెచ్ఎం భువనేశ్వరీ పాల్గొన్నారు.

తంబళ్లపల్లె : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంత చేయాలని స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారి సందప్ప కోరారు. గురువారం ఆటల పోటీల నిర్వహణకు తంబళ్లపల్లె ఉన్నత పాఠశాల కన్నెమడుగు, రేణుమాకులపల్లె ఉన్నత పాఠశాలలోని మైదానాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజులు ఉన్నారు.

జగనన్న పథకాలు దేశానికే ఆదర్శం

- బయట రాష్ట్రాల్లో అమలవుతున్న మన పథకాలు
- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


లబ్ధిదారులకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ : ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం గుర్రంకొండలోని తెలుగు జెడ్పీహైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ, ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ కాలనీ లబ్ధిదారులకు ఓటీఎస్ పట్టాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై సీఎంకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయన్నారు.

రూ.2 కోట్ల భవనాలకు ప్రారంభోత్సవం

గుర్రంకొండ పట్టణంలో రూ.2 కోట్లతో నిర్మించిన నూతన ప్రభుత్వ భవనాలకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. గురువారం స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మించిన రెండు సచివాలయాల భవనాలు, రెండు ఆర్బీకే భవనాలు, ఒక విలేజ్ క్లీనిక్ భవనాలకు ప్రారంభోత్సవం నిర్వహించారు. మార్కెట్‌కమిటి చైర్మెన్ రవినాయక్, జెడ్పీటీసీ సమ్రీన్‌ముక్తియార్, మండల ఆర్‌బీకే చైర్మెన్ జయచంద్రా రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు నక్కాచంద్రశేఖర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల,ఎల్వీరమణ,వైస్‌ఎంపీపీ కరుణాకర్, శ్రీరెడ్డెమ్మకొండ చైర్మెన్ నరసింహారెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడప గడపకు మన ప్రభుత్వం

గుర్రంకొండ : గురువారం మండలకేంద్రమైన గుర్రంకొండలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ రవినాయక్, జెడ్పీటీసీ సమ్రీన్‌ముక్తియార్, మండల ఆర్‌బీకే చైర్మెన్ జయచంద్రా రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు నక్కాచంద్రశేఖర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎల్వీరమణ, వైస్‌ఎంపీపీ కరుణాకర్, శ్రీరెడ్డెమ్మకొండ చైర్మెన్ నరసింహారెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, మాజీఎంపీపీ జమీర్, సర్పంచ్‌లు రౌనఖ్‌భాషా, ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు రాజగోపాల్, కాదిర్, నక్కామధు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పిల్లల భవిష్యత్తుకు బంగారుబాట

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

పెద్దతిప్పసముద్రం : విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, నాయకులు మహమూద్, శివన్న, డ్రిప్ రమణ, గణపతిరెడ్డి, రియాసత్ అలీఖాన్ అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంజూరైన బైజూస్ ట్యాబ్‌లను ఎంఈఓ నారాయణ ప్రజాప్రతినిధులచే పంపిణీ చేయించారు.

బి.కొత్తకోట : విద్యతో విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని సింగిల్‌విండో చైర్మన్ అమరనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఆదర్శ విద్యాలయంలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సీఎం జగన్ పుట్టినరోజు పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఎంఈవో రెడ్డిశేఖర్ మాట్లాడుతూ మండలానికి 555 ట్యాబ్‌లు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, ప్రిన్సిపాల్ శీనునాయక్, ఎఫ్‌పీఓ మాజీ చైర్మన్ శశిభూషణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమండ్యం : ప్రాథమిక స్థాయిలోనే విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ కడప సుధాహరరెడ్డి అన్నారు. మండలంలోని కలిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రామచంద్ర, సర్పంచ్ జింకా విశ్వనాథ్, మాజీ సర్పంచ్ విజయకుమార్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో మేధోశక్తిని పెంపొందించుకోవాలి

తంబళ్లపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పోటీప్రపంచంలో ఉన్న విద్యస్థాయి నుంచే విద్యార్థుల మేధోశక్తిని పెంపొందించేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని మండల అభివృద్ధికమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. గురువారం తంబళ్లపల్లె జడ్పీ, మోడల్ స్కూల్, కోటకొండ యూపీ, కోసువారిపల్లె, జడ్పీ, గోపిదిన్నె పాఠశాలల్లో 170 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కరీమ్, ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచులు విజయలక్ష్మి, అరుణ, సుధాకర్‌రెడ్డి, హెచ్ఎంలు శ్రీనివాసులు, హేమంత్‌కుమార్, సురేష్‌బాబు, రమణారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

పీలేరు : ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షేక్ షఫీ, మహితా ఆనంద్, భాస్కర్‌రెడ్డి, హెచ్ఎంలు నటరాజన్, రెడ్డిబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

వాల్మీకిపురం : విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేస్తూ పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచ్ గంగులమ్మ, మాజీ జెడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి అన్నారు. గురువారం పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న 170మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్ళభాస్కర్, కేశవరెడ్డి, రాయుడు, అబ్దుల్ కలీమ్, ఆనంద, ఎంఈవో వెంకటలక్ష్మి, హెచ్ఎం సావిత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలి

కేవీపల్లె : విద్యార్థులు ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.ఎంఈవో రెడ్డిబాషా మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ప్రిన్సిపాల్ రెడ్డిప్రదీప్, హెచ్ఎంలు చంద్రయ్య, వై.వి. రమణ పాల్గొన్నారు.

కలకడ : ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించడం ద్వార ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించినట్లు అవుతుందని ఎంపీపీ శ్రీదేవి, ఎంఈఓ మునీంద్రనాయక్‌లు అన్నారు. కె.బాటవారిపల్లె జిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలలో 8వతరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈఓ-2 రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, క్లష్టర్ హెచ్ఎంసరస్వతిరెడ్డి పాల్గొన్నారు.

కలికిరి : ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థుల ఉజ్వల భవితే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. కలికిరి ఇందిరమ్మకాలనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, ఎంఈఓ కరీముల్లా, ఎంపీడీఓ గంగయ్య, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.


తంబళ్లపల్లె: మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో నాయకులు, ఉపాధ్యాయులు


పెద్దమండ్యం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సింగిల్ విండో చైర్మన్ కడప సుధాహరరెడ్డి


పెద్దతిప్పసముద్రం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం


బి.కొత్తకోట: ట్యాబ్‌లతో విద్యార్థులు


కలకడ: ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లతో విద్యార్థులు, ఎంపీపీ శ్రీదేవి, తదితరులు.


కలికిరి: విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్, ఎంఈఓ తదితరులు